# తుంగతుర్తి నియోజకవర్గం ను ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి చేస్తా.

**-స్వతంత్ర భారతదేశం లో సన్న బియ్యం పంపిణిని మించిన సంక్షేమ పథకం లేదు.**

**- జూలై 14 న మధ్యాహ్నం 3:00 గంటలకి జరిగే నూతన రేషన్ కార్డుల పంపిణి ప్రారంభోత్సవ కార్యక్రమం కి వేలాదిగా తరలిరావాలి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రినలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**



తుంగతుర్తి సూర్యాపేట జూలై 11( వుదయం) ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం తిరిమలగిరి లో జూలై 14 న సి ఎం చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులు పంపిణి ప్రారంభోత్సవం చేసే సభ పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి,ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లురు లక్ష్మణ్ కుమార్ లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి యన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 100 సంవత్సరాలలో భారతదేశం లోని ఏ రాష్ట్రము చేయని బి సి కులగణన 1.04 లక్షల ఎన్యూమరేటర్ల ద్వారా సేకరించి విజయవంతం చేశామని ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేసి, బి సి లకి స్థానిక సంస్థ ఎన్నికలలో 42 శాతం అమలు కొరకు చట్టం తెచ్చామన్నారు. ప్రజల కోరిక మేరకు ఎస్ సి వర్గీకరణ చేశామని బి సి కులగణన,ఎస్ సి వర్గీకరణ అనే రెండు క్యాబినెట్ సబ్ కమిటిలకి చైర్మన్ గా నేనే వ్యహరించానని తెలిపారు.జూలై 14 న 5 లక్షల కార్డులు నూతనంగా ఇవ్వబోతున్నామని, అదనంగా కుటుంబ సభ్యులని రేషన్ కార్డులలో చేర్చుతున్నామని 13000 కోట్ల రూపాయలు ద్వారా 3.10 కోట్ల మందికి 6 కేజీల సన్నబియ్యం ఉచితంగా ఇచ్చి 95 లక్షల కుటుంబాల పేదవారికి కడుపు నిండా అన్నం పెట్టి ఆకలి తీర్చటం,అర్హులందరికీ రేషన్ కార్డుల ఇవ్వటం అనేవి నాకు చాలా సంతోషం, సంతృప్తి ని ఇచ్చాయని ఇలాంటి పేదవారికి ఆహార భద్రత కల్పించే సంక్షేమ పథకాలు స్వతంత్ర భారత దేశంలోనే లేవని తెలిపారు.గత పాలకులు ఉప ఎన్నికలు ఉన్నప్పుడే రేషన్ కార్డులు ఇచ్చారని కానీ మేము అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని, రేషన్ కార్డులు జారీ నిరంతర ప్రక్రియ అని తెలిపారు.సన్న బియ్యం ద్వారా పేదల ఆకలి తీర్చేందుకు రైతులకి 500 బినస్ ఇచ్చి, మిలర్ల ద్వారా మర ఆడించి సన్న బియ్యం సేకరిస్తున్నామని గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం దుర్వినియోగం అయ్యాయని తెలిపారు.జూలై 14 న వీరులు పుట్టిన పోరాటాల గడ్డ తుంగతుర్తి గడ్డ నుండి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు చేతులు మీదుగా రాష్ట్ర వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణి చేసే బహిరంగ సభకి వేలాదిగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. తదుపరి ఇంచార్జి మంత్రి అడ్లురు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత పాలకులు పేదల సంక్షేమం కోసం ఎ పథకం చేయలేదని, పేదవారికి నూతన రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు. కానీ ప్రజా ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని జూలై 14 న మధ్యాహ్నం 3:00 గంటలకి జరిగే నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని అందరు సమన్వయము చేసుకుంటూ ఎవరు ఊహించని విధంగా విజయవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశం లో జిల్లా ఎస్పి కే నరసింహా, అదనపు కలెక్టర్ పి రాంబాబు, డిఆర్డీఓ వివి అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డియస్ఓ మోహన్ బాబు, ఆర్డీఓ వేణు మాధవరావు, తహసీల్దార్ హరి ప్రసాద్, అధికారులు, ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద మధ్య తరగతి ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి.

**-ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుంది.**

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**

కోరుట్ల జూలై 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్య తరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోనీ కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు లు విచ్చేసి 19 లక్షల 46 వేల 500 రూపాయల విలువ గల 40 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి పంపిణీ చేశారు అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా



అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం ఎంపీపీఎస్ పాఠశాలకు ఎస్డీఎఫ్ నిధుల మంజూరు

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

కోరుట్ల జూలై 11 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం ధర్మారం గ్రామంలో గల ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి పనుల కోసం స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నుండి 3 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి రాష్ట ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని కావున ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు అలాగే విద్యార్థుల సౌకర్యార్థం మధ్యాహ్న భోజనం ఉచిత పార్టీ పుస్తకాల యూనిఫాంల పంపిణీ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు కావున విద్యార్థులు ప్రభుత్వ అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు అనంతరం పలువురు విద్యార్థులు జువ్వాడి నర్సింగరావు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల



నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం.

**-ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల జూలై 11 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొన్న జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ విద్య ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపగా పార్టీ కార్యాలయంలో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ విద్య ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం అనేది చారిత్రాత్మక నిర్ణయం 1 లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులతో కుల గణన చేయటం జరిగిందని కేంద్రం సైతం జన గణన లో కుల గణన కూడా కలపడం రాష్ట్ర ప్రభుత్వ కష్టానికి నిబద్ధతకు దక్కిన గుర్తింపు అని బీసీ రిజర్వేషన్ కుల గణన అసెంబ్లీ లో ప్రవేశ పెట్టి 42 శాతం బీసీ రిజర్వేషన్ ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీ లో అమోదం తెలపడం తనకు ఈ సువర్ణ అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నమని జగిత్యాల ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానారు రిజర్వేషన్ అమలు విషయంలో కేంద్రం రాజ్యంగా సవరణ చేయాలని మున్సిపల్ పంచాయతీ ఎన్నికలలో రిజర్వేషన్ బీసీ లకు రాజకీయ ఎదుగుదలకు ఒక గొప్ప అవకాశం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అగ్ర వర్ణాలకు చెందిన బీసీ పక్షపాతి పథకాలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు గతంలో గంగపుత్రులకు చెరువులపై గౌడ కులస్తులకు చెట్టుపై రజకులకు దోబి ఘాట్ హక్కు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని నేడు వ్యవసాయ రంగ అభివృద్ధికి ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్ట్ బాగ్రానంగల్ ప్రాజెక్ట్ నిర్మాణం జగిత్యాల కేంద్రంగా కాడా ప్రాజెక్ట్ ఉత్తర తెలంగాణ కు గుండె కాయగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీ ఎస్సీ ఎస్టీ లకు ఎన్నో కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందన్నారు రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ కి అనుగుణంగా నేడు బీసీ రిజర్వేషన్ చేపట్టడం జరిగిందని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ 42 శాతం రిజర్వేషన్ అమలు కానుందన్నారు గత ఎన్నికల్లో సైతం బీసీ ఎస్సీ ఎస్టీ లకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయటానికి బి ఫాం లు ఇచ్చి పెద్ద పీట వేయటం జరిగిందని కేంద్ర ప్రభుత్వం ను కోరుతున్నామని గతంలో తమిళనాడు కు ఇచ్చిన రిజర్వేషన్ సవరణ తెలంగాణ కు కూడా అమలు చేయాలని బీసీ రిజర్వేషన్ కమిటీ ఉప సంఘం సభ్యులు మంత్రులు క్యాబినెట్ సభ్యులు ముఖ్యమంత్రి కి బీసీ ల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నమన్నారు గురువారం రోజు బీసీ లకు ఒక సంతోషకరమైన మరపు రాని రోజు అని అన్నారు ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ నాయకులు మోర హనుమాన్లు గిరి నాగభూషణం కోల శ్రీనివాస్ బాల ముకుందం అడువాల లక్ష్మణ్ రవీందర్రావు గన్నె రాజిరెడ్డి కాటిపల్లి గంగారెడ్డి రాజేందర్ రెడ్డి మనోహర్ రెడ్డి క్యాదసు నాగయ్య చెట్పల్లి సుధాకర్ అంకం సతీష్ శేఖర్ గౌడ్ ముసుకు నారాయణరెడ్డి గంగ రాజం కుసరి అనిల్ వీరబత్తిని శ్రీను రవీందర్ రెడ్డి గోడిసెల గంగాధర్ రౌతు గంగాధర్ రామ్మోహన్రావు శ్రీనివాస్ గౌడ్ కట్ట రాజేందర్ గంగారెడ్డి బిక్షపతి జింబర్తి రాజ్ కుమార్ క్యాదసు నవీన్ సొల్లు సురేందర్ సుశీల్ హరీష్ మల్లారెడ్డి సుధాకర్ రావు ప్రవీణ్ రావు రవి ప్రవీణ్ గంగాసాగర్ తదితరులు పాల్గొన్నారు

# దశాబ్దాల కాలం గడచిన నెరవేరని కల.

**-18 మాసాల్లోనే నెరవేర్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.**

కోరుట్ల జూలై 11 (వుదయం ప్రతినిధి) స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను ఆమోదిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకున్న సందర్భంగా శుక్రవారం కథలాపూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి స్వీట్ పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయతి నాగరాజ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్ రాష్ట్ర పిసిసి కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య లు మాట్లాడుతూ భారత్ జూడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ మన రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎనలేని కృషి వల్ల ఇది సాధ్యపడిందని ఇందుకు సహకరించినటువంటి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈకార్యక్రమంలో కథలాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష ప్రసాద్ వెలిచాల సత్యనారాయణ వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాశవత్రి వంశీ మండల



కార్యవర్గ సభ్యులు జవాజి రవి ఎస్సీ సెల్ పంబాల శంకర్ బీసీ సెల్ లింగ గౌడ్ మండల యూత్ అధ్యక్షులు అంబటి రాధాకృష్ణ ఏఎంసీ డైరెక్టర్ వాకిట రాజారెడ్డి లింగారావు ఎండి మొహిద్దిన్ అంగ మహేష్ భూపెల్లి సాయబు తిరుపతి నాయక్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల 60వ వసంతోత్సవ వేడుకలు

జగిత్యాల జూలై 11 (వుదయం ప్రతినిధి) ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జగిత్యాల 60 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఎమ్మెల్సీ ఎల్ రమణ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ లు సందర్శించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల ఆవిర్భవించి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులందరు త్వరలో సమావేశమై 60 వసంతాల ఉత్సవాలను కళాశాలలో నిర్వహించాలని తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎమ్మెల్యే లను కళాశాల అభివృద్ధికి ఒక్కొక్కరు లక్ష రూపాయల చొప్పున విరాళాలను ప్రకటించారు కళాశాల పూర్వ విద్యార్థులు కూడా 60 వసంతాల సందర్భంగా కళాశాల అభివృద్ధికి తమ వంతుగా విరాళాలు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు త్వరలో నిర్వహించబోయే ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని పిలవాలని తెలిపారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కళాశాలలో అడ్మిషన్లు పెంపొందించుటకై కావాల్సిన కార్యాచరణ తెలిపారు కళాశాల ఆవరణలో హాస్టల్ వసతి ఆడిటోరియం భవన నిర్మాణం నూతన పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు అధ్యాపక పోస్టుల భర్తీ కొరకై త్వరలో ప్రభుత్వానికి నివేదిక సమర్పించి అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏ అశోక్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్న వసతులు కోర్సులు అడ్మిషన్ల కొరకై తీసుకుంటున్న చర్యలను వారికి నివేదిక సమర్పించారు ఈకార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థులు అధ్యాపకులు శ్రీనివాస్ రాజు సాయి మధుకర్ గోవర్ధన్ సురేందర్ శ్రీనివాస్ విద్యార్థులు ఎన్సిసి క్యాడేట్స్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలో కాంపౌండ్ వాల్ వాష్ రూం ఏర్పాటు చేయాలి.

**-జువ్వాడి నర్సింగరావు కు వినతిపత్రం సమర్పించిన హాజీపుర నేతలు.**

కోరుట్ల జూలై 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ రెండో వార్డ్ హాజీపురా లో గల ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం వాష్ రూమ్ లు కాంపౌండ్ వాల్ లేక విద్యార్థులు చాలా రోజుల నుండి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ ప్రభుత్వ పాఠశాలలో అమ్మాయిలు 40 మంది అబ్బాయిలు 39 మంది మొత్తం 79 మంది విద్యార్థులు చదువుతున్నారు ముఖ్యంగా పాఠశాల ముగిసిన సమయం తర్వాత లోకల్ అబ్బాయిలు గుట్కా సిగరెట్ బీర్ లు తాగుతూ క్లాస్ రూమ్ లను పాడు చేస్తున్నారు గుట్కా తింటూ గోడల పైన ఉమ్ముతున్నారు బీర్లు తాగుతూ క్లాస్ రూంలోనే బాటిల్లను వదిలి వేస్తున్నారు కావున ఈ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కు వినతి పత్రాన్ని అందజేసినట్టు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ వాసిన్ రెండో వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ ముస్బిత్ తెలిపారు



# సఖి టీం చే అవగాహన సదస్సు.



కోరుట్ల జూలై 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఈ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు సకేటియం వారిచే ఆడపిల్లల భద్రత విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సఖి టీం సీఏ కట్కూరి లావణ్య వారి బృందం హైస్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు బృందం వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఫోక్సో చట్టం యొక్క విశిష్టతను ఫోక్స చట్టం వలన చెడు మార్గంలో ప్రయాణించేవారు జైలుకు వెళ్తారని తెలిపారు అలాగే మైనర్ మేయర్ వయస్సు యొక్క తేడాలను వివరించారు అలాగే ఆడపిల్లలకు భద్రతపరమైన ఏవైనా సమస్యలు ఉంటే ధైర్యంగా 181 సఖి టీం టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి విషయాలను చెప్పి సహాయం తీసుకువచ్చునని తెలియజేయడం జరిగింది సమాజంలో నేడు యువత చెడు మార్గంలో ప్రయాణిస్తుంది కాబట్టి సాధ్యమైనంత వరకు అవసరమైన విషయాలలో జోక్యం చేసుకోకుండా చదువు పైన దృష్టి కేంద్రీకరించాలని ఎవరైనా ఏరకంగానైనా బయట వ్యక్తులు గాని స్కూల్ వ్యక్తులు గాని ఇబ్బంది కలిగించిన వెంటనే స్కూల్ యాజమాన్యానికి తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి వెంటనే తెలియజేయడం వలన సమస్యను రాకుండా చేసుకోవచ్చునని వివరించారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్ ప్రబంధ కాలనీ సమితి సభ్యులు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్లపై మంత్రి పొన్నం హామీ.

**-టీబీసీ జేఏసీ అధ్యక్షులు హరి అశోక్ కుమార్**

జగిత్యాల జులై 11 (వుదయం ప్రతినిధి) బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చినట్లు టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తెలిపారు శుక్రవారం టీబీసీ జేఏసీ సంఘ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు గురువారం కేబినెట్ సమావేశంలో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపిన సందర్భంగా తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రి నివాసంలో కలిసి ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపామన్నారు భవిష్యత్తులో న్యాయ పరంగా ఈ ఆర్డినెన్స్ నిలువాలంటే తమిళనాడు తరహాలోనే రాజ్యాంగ పద్దతిలో తొమ్మిదో షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్ల అంశాన్ని చేర్చి బీసీలకు విద్యా,ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం పెంచాలని కేంద్రం పై ఒత్తిడి తేవాలని కోరామన్నారు ఈసమావేశంలో రాష్ట్ర నాయకులు బండారి విజయ్ సింగం భాస్కర్ పుప్పాల నర్సింగరావు రాచర్ల కృష్ణ మనోహర్ పటేల్ కస్తూరి శ్రీమంజరి తదితరులు పాల్గొన్నారు



# బండి సంజయ్ జన్మదిన వేడుకలు.

**-కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన బీజేపీ నేతలు.**



కోరుట్ల జూలై 11 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని 18 గ్రామాల్లో శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి బండి సంజయ్ కుమార్ ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు అనంతరం కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా కోడిపెల్లి గోపాల్ రెడ్డి కంటే సత్యనారాయణ గాంధారి శ్రీనివాస్ రాచమడుగు వెంకటేశ్వరావు సునీల్ కాసోజి ప్రతాప్ మహేష్ జలంధర్ శ్రీకర్ ప్రమోద్ భారతీయ జనతా పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# లయన్ క్లబ్ ఆధ్వర్యంలో ఈరోజు వరల్డ్ పాపులేషన్ డే సందర్భంగా



మెట్ పల్లి జూలై 11 (వుదయం విలేఖరి) సాహితి ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ లో కుటుంబ నియంత్రణ దాని ఆవశ్యకత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు అనంతరం అధ్యక్షులు వెలుమల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అని కుటుంబ నియంత్రణ వల్ల ఎంతో మేలు జరుగుతుందని కుటుంబ నియంత్రణ లేని కుటుంబాలు దిగువ స్థాయిలో ఉంటున్నారని దీనిని ప్రతి ఒక్కరు అవగాహన చేసుకుని దీనిపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు కార్యదర్శి జైపాల్ రెడ్డి కోశాధికారి వేములవాడ చంద్రశేఖర్ జెడ్సి పోలీస్ శ్రీనివాస్ ఇల్లెందుల శ్రీనివాస్ గుండా రాకేష్ దొంతుల ఆంజనేయులు బొప్పరాతి లక్ష్మణ్ ఇల్లెందుల రమేష్ జోగ జగదీశ్వర్ జోగ నరేష్ గంగాధర్ అధ్యాపకులు విద్యార్థిని లు పాల్గొన్నారు

# ప్రెస్ క్లబ్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా హరీష్ సాజిద్





మెట్ పల్లి జూలై 11 (వుదయం విలేఖరి) జగిత్యాల జిల్లా టియుడబ్ల్యూజె (ఐజేయు) ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గంలో మెట్పల్లి పట్టణానికి చెందిన భాషెట్టి హరీష్ సాజిద్ పాషా ఇరువురు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మెట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరం సంజీవ్ ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్ గౌరవాధ్యక్షులు మాసుల ప్రవీణ్ గౌరవ సలహాదారుడు దాసం కిషన్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ లు శుభాకాంక్షలు తెలియజేశారు జిల్లా కార్యవర్గంలో మా ప్రెస్ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం మాకు చాలా సంతోషంగా ఉందని జర్నలిస్టుల సమస్యలను జిల్లా కార్యవర్గ దృష్టికి తీసుకుపోవడానికి మాకు అవకాశం ఇచ్చినందుకు జగిత్యాల జిల్లా కార్యవర్గానికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా హరీష్ సాజిద్ మాట్లాడుతూ మాకు జగిత్యాల జిల్లా కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించిన

మా మెట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు గౌరవాధ్యక్షునికి గౌరవ సలహాదారులకు టియుడబ్ల్యూజె (ఐజేయు) ప్రింట్ మీడియా మెట్పల్లి కార్యవర్గ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ జర్నలిస్టుల హక్కుల సాధన కొరకు కృషి చేస్తామని తెలియజేశారు

# యూసఫ్ నగర్ గ్రామంలో సంఘ భవనాలకు నిధుల మంజూరు.

**-అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం.**

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల జూలై 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామంలో గల పద్మశాలి సంక్షేమ సంఘానికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ 3 లక్షల రూపాయల ప్రొసీడింగ్ పత్రాన్ని పద్మశాలి సంక్షేమ సంఘ సభ్యులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం అదే గ్రామంలో గల విశ్వబ్రాహ్మణ సంఘానికి కూడా 3 లక్షల రూపాయల ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు అందులో భాగంగానే సంఘ భవనాలకు కూడా నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు పద్మశాలి సంక్షేమ సంఘం విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ జిల్లా అధ్యక్షుని జన్మదిన వేడుకలు.

**-కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల జూలై 11 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలను కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ వెంకటేష్ గౌడ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ అరవిందును విమర్శించే స్థాయి కోరుట్ల ఎమ్మెల్యేకు లేదు.

**-బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు**



కోరుట్ల జూలై 11 (వుదయం ప్రతినిధి) ఇక్కడి రైతుల చిరకాల వాంఛ అయిన పసుపు బోర్డును ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ను విమర్శించే స్థాయి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కి లేదని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు అన్నారు ఇటీవల నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పై కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చేసిన వ్యాఖ్యల పట్ల శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయం నుంచి ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు కొన్ని సంవత్సరాలు చెరుకు రైతులకు లాభదాయకంగా ఉన్న ఎన్డీఎస్ఎల్ ను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 2015లో లే ఆఫ్ ప్రకటించిందన్నారు సక్రమంగా నడుస్తున్న కర్మాగారాన్ని మూసివేయగా సుమారు 15 వేల ఎకరాల్లో పంటను చెరుకు రైతులు నష్టపోయి ఉపాధి లేక వారితో పాటు వారి పిల్లల సైతం ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే ప్రస్తుతం చెరుకు రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు కొంత మంది చెరుకును పండించలేక మరి కొంతమంది రైతులు చెరుకును పండించి దూరప్రాంతాల్లో ఉన్న చక్కెర కర్మాగారాలకు తరలించుకుంటూ వ్యయ ప్రయాసాలను ఎదుర్కొంటున్నారన్నారు గతంలో జరిగిన ఎన్నికల్లో చక్కెర కర్మకారాన్ని స్వాధీనం చేసుకొని నడిపిస్తామని హామీనిచ్చి అది నెరవేర్చకుండానే అప్పటి సీఎం కేసీఆర్ రైతులను నయవంచనకు గురి చేశారని గుర్తు చేశారు అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రానికి రెండు నవోదయ పాఠశాలలను మంజూరు చేయించిన ఘనత నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ దక్కుతుందన్నారు ఇందులో ఒకటి కోరుట్ల నియోజకవర్గంలో మంజూరు చేయించామన్నారు ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నార కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు కానీ ఇదంతా తెలియని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదన్నారు గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామని ఇది చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారానికి తెర లేపుతున్నారన్నారు పసుపు బోర్డు ఏర్పాటుతో ఇక్కడే రైతులకు ఎంతో మేలు చేకూరనుందని కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు మేలు కలగడం ఇష్టం లేకనే బీఆర్ఎస్ నేతలు అర్థరహిత ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు ఇలాంటి విమర్శలు మానుకొని అభివృద్ధి ప్రజా సంక్షేమానికి సహకరించాలని కోరారు

# ఫామ్ హౌస్ పాలన వద్దని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని మద్దతు.

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల జూలై 11 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఫాంహౌస్ నుండి దుర్మార్గపు ప్రజా కంటక పరిపాలన సాగించిన కెసిఆర్ ను గద్దె దించి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వాన్ని గద్దెనెక్కించారని రకాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఉచిత పథకాలను చూసి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారని టిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చెసిన వ్యాఖ్యలను ఖండించారు ప్రజాస్వామ్యం లో పాలకులను ప్రజలే నిర్ణయిస్తారని ఆ విధంగా గద్దెనెక్కిన కేసీఆర్ ప్రజా కంటక పరిపాలన చేశాడని ప్రజలు గత శాసనసభ ఎన్నికల్లో దుర్మార్గపు పాలన సాగిస్తున్న కేసీఆర్ ను గద్దె దించి కాంగ్రెస్ పార్టీ విధానాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ పట్ల సంపూర్ణ విశ్వాసంతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అలాంటి ప్రజలను మత్తుమందు చల్లుతే కాంగ్రెస్ పార్టీని గెలిపించారని మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అనడం ప్రజలను అవమానించడమేనని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతులకు 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని ఒక రాష్ట్ర ప్రభుత్వం స్వంతంగా ఇంత పెద్ద మొత్తంలో రుణమాఫీ చేయడం భారతదేశ చరిత్రలోనే ఇప్పటికి జరగలేదన్నారు టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమయంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఏ ఒక్క రైతుకు కూడా లక్ష రూపాయలు ఏకకాలంలో మాఫీ చేయలేదని ఈ విషయం ప్రవీణ్ కుమార్ కు తెలియదా అని అన్నారు ఎన్నికలకు ముందు ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి గద్దెనెక్కిన కేసీఆర్ మూడు ఎకరాలు కాదు కదా మూడు సెంట్ల భూమి కూడా ఇవ్వలేదని అలాగే దళిత బంధు పథకం పేరు చెప్పి ఓట్లు దండుకొని దళితుల్ని మోసం చేశాడని ఈ విషయం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు తెలియదా అని అన్నారు కాళేశ్వరం ప్రాజెక్టు పేరు చెప్పి లక్ష కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారని కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్రం వచ్చిన కాలం నుండి నేటి వరకు నిర్మించిన ఏ ఒక్క ప్రాజెక్టు కూడా కొట్టుకుపోలేదని కానీ కెసిఆర్ ఒకే ఒక్క ప్రాజెక్టు కట్టడాని ఆ ప్రాజెక్టు పూర్తిగా నిరుపయోగంగా మారిందని ఇది ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు కనపడడం లేదా అని జువ్వాడి కృష్ణారావు ప్రశ్నించారు దేశానికి స్వాతంత్రం వచ్చిన సమయం నుండి కాంగ్రెస్ పార్టీ పరిపాలన సాగిస్తే కేవలం 69 వేల కోట్ల రూపాయల అప్పు చేస్తే ఒక్క కేసీఆర్ కుటుంబం రాష్ట్రంలో అధికారం చేపట్టి మిగులు బడ్జెట్ తో ఉండి సంపన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణను 8 లక్షల కోట్ల రూపాయల అప్పులు తెలంగాణ ప్రజలపై పెట్టి దివాలా తీయించిన ఘనత కేసీఆర్ దేనని జువ్వాడి కృష్ణారావు అన్నారు ఈ 8 లక్షల కోట్ల రూపాయల అప్పు భారాన్ని ఎవరు భరిస్తారు కెసిఆర్ కల్వకుంట్ల కుటుంబ భరిస్తుందా అని నిలదీశారు నెల వడ్డీ రూపంలోనే 6000 కోట్ల రూపాయలు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన దౌర్భాగ్యస్థితి కల్పించింది కల్వకుంట్ల కుటుంబం కాదా అని అన్నారు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చిందని కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పది సంవత్సరాల కాలంలో పది రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చాక ఈరోజు అర్హులందరికీ కూడా రేషన్ కార్డు పంపిణీ చేస్తున్నామన్నారు యావత్ భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రేషన్ కార్డు పై సన్న బియ్యం అందజేసి సంపన్నులతో సమానంగా బీదలు కూడా భోజనం చేయాలనే సదుద్దేశంతో ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా సన్నబియ్యం పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిందన్నారు ఆనాడు కెసిఆర్ అధికారంలో ఉన్న కాలంలో అప్పటివరకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి రెండు నెలలకు ఒకసారి విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి ఉండగా కెసిఆర్ అధికారంలోకి వచ్చి ప్రతి నెల విద్యుత్ బిల్లులు ముక్కుపిండి పేద ప్రజల దగ్గర వసూలు చేసింది వాస్తవం కాదా అని అన్నారు రాష్ట్రంలో కరువు తాండవిస్తున్న సమయంలో వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్తు అందజేసినది గత కాంగ్రెస్ పార్టీదేనని నేడు ప్రతి ఇంటికి గృహ లక్ష్మీ పథకం కింద రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందజేస్తున్నది ఇది ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు కనబడడం లేదా అని జువ్వాడి కృష్ణారావు నిలదీశారు గతంలో కేసీఆర్ వరి వేస్తే ఉరి అని రైతులను భయభ్రాంతులకు గురి చేసింది వాస్తవం కాదా వరి పండిస్తే బోనస్ ఇస్తానని చెప్పి పంట కూడా కొనుగోలు చేయకుండా రైతులను కన్నీటికి గురి చేసింది కేసీఆర్ కాదా అని నిలదీశారు నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సన్నధాన్యం పండిస్తే క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా నేడు ప్రతి క్వింటాలకు 500 రూపాయలు రైతుల ఖాతాలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వేస్తున్నదని తెలియజేశారు ఎన్నికల సమయంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలో భాగంగా వీటన్నింటినీ చేసుకొస్తుందని అదేవిధంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతోపాటు మహిళలను సొంతదారులుగా మార్చే పథకాన్ని తీసుకొచ్చి మహిళ సంఘాలకు బస్సులను అందజేసే బృహత్తర కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టిందని కృష్ణారావు అన్నారు మెట్టుపల్లి ఖాదీ బోర్డు దేశంలోనే అత్యున్నత కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఖాదీ బోర్డు అధ్యక్షుడు అయ్యాక ఖాదీ బోర్డును అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా తయారు చేశాడని కిసాన్ నగర్ పూడూర్ తదితర ప్రాంతాల్లో ఉన్న ఖాదీ స్థిరాస్తుల్ని కమిషన్లు దండుకుని కారు చౌకగా అమ్ముకున్న విషయం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి తెలియదా అని ప్రశ్నించారు కల్వకుంట్ల కుటుంబాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇంతలా ఎందుకు వెనుకేసుకొస్తున్నారుఅనే విషయం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు మల్లాపూర్ మండలంలో పర్యటించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇదే మండలంలోని ముత్యంపేట నిజాం చక్కెర ఫ్యాక్టరీ గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రారంభిస్తే టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం మూసి వేయించిందని ఫ్యాక్టరీ కనుక తెరవకపోతే ఫ్యాక్టరీ గేట్ కి ఉరి వేసుకుంటానని ప్రకటించి ఎమ్మెల్యేగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ను పక్కనే కూర్చోబెట్టుకొన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ విషయంలో ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు కాంగ్రెస్ పార్టీ పుట్టింది అధికారం కోసం కాదని దేశ స్వాతంత్రం కోసం ఆనాడు బ్రిటిష్ వారితో పోరాడిందని నేడు తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ నే అని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించడం సరైన విధానం కాదని ఆరోజు బిఎస్పీ పార్టీలో ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కెసిఆర్ ను కల్వకుంట కుటుంబాన్ని విమర్శించి నేడు ఎందుకు మౌనం వహిస్తున్నారని అన్నారు కల్వకుంట్ల తారక రామారావు మంత్రిగా కోరుట్ల నియోజకవర్గంలో పర్యటించిన సమయంలో ధాన్యం కొనుగోలులో అవినీతికి పాల్పడుతున్నందుకు నిరసనగా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు ధర్నా చేస్తే వాళ్ళు అసలు రైతులే కాదని కేసులు వేయించి జైలుకు పంపించింది కల్వకుంట్ల కుటుంబం కాదా అని నిలదీశారు కల్వకుంట కుటుంబం ఏ ప్రాంత పర్యటనకు వెళ్లిన ఆ ప్రాంతంలో ఉన్న ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీస్ స్టేషన్లో బంధించడం హౌసా రెస్ట్ చేయడం ఇంకా ప్రజలు మర్చిపోలేదని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మర్చిపోయారేమో అని జువ్వాడి కృష్ణారావు అన్నారు గతంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో గురుకుల పాఠశాలల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురయ్యారని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తొలి నెలలో పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో ఇరువురు బాలురు మరణించగా హుటాహుటిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గురుకుల పాఠశాలను సందర్శించి మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించారని అలాగే గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన నిధుల కంటే 40% నిధులను అదికంగా కేటాయించి మెనూ పూర్తిగా మార్చి నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు అందిస్తున్నదని కృష్ణారావు అన్నారు గత శాసనసభ ఎన్నికల సమయంలో కామారెడ్డి లో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ ప్రతిపాదించిన రాహుల్ గాంధీకి అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే కు నిన్న జరిగిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో స్థానిక సంస్థల్లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి అనంతరం ఎన్నికల నిర్వహిస్తామని మంత్రివర్గం తీర్మానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కోరుట్ల నియోజకవర్గ ప్రజల పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# రవీంద్ర ప్లే స్కూల్లో ఘనంగా ఆషాఢ మాస బోనాల మహోత్సవాలు.

జగిత్యాల జులై 11 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణంలోని సిద్ధార్థ విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక రవీంద్ర ప్లే స్కూల్లో ఆషాడ మాస బోనాలు కార్యక్రమాన్ని నిర్వహించారు ముందుగా ఈ కార్యక్రమాన్ని ట్రస్మా జిల్లా అధ్యక్షులు బి శ్రీధర్ రావు పాఠశాల చైర్మన్ మంజుల రమాదేవి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల నుండి స్థానిక గాజుల పోచమ్మ ఆలయం వరకు పెద్ద సంఖ్యలో ర్యాలీగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు దీనిలో భాగంగా విద్యార్థులు చేసిన నృత్యాలు పోతరాజు వేషాలు అమ్మవారి వేషధారణతో ఉన్న చిన్నారులు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను ఎల్లవేళలా చేస్తుంటామని పాఠశాల నిర్వాహకులు సుమన్ రావు తెలియజేశారు ఈకార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మంజుల రమాదేవి పాఠశాల డైరెక్టర్స్ ట్రస్మా జిల్లా అధ్యక్షులు బి శ్రీధర్ రావు రజిత జె హరిచరణ్ రావు మౌనిక బి హరిచరణ్ రావు బి అజిత జె రాజు కె కిషన్ రవళి లతో పాటు గాజుల పోచమ్మ ఆలయ చైర్మన్ గాజుల రాజేందర్ ఉపాధ్యాయులు పోషకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

